**కురిసిన మబ్బు తన బాధ్యత తీరిపోయినట్లు కరిగిపోతుంది. నిశ్శబ్దంగా. కరిగిన ఆశక్తే లేకపోతే ప్రకృతికి జీవ చైతన్యం యెక్కన్నించీ వచ్చేది ?**

అంతవరకు నింపాదిగా మైదానంగుండా ప్రయాణిస్తున్న రైలు ఒక్కసారిగా తాటిచెట్ల తోపులోకి ప్రవేశించేసరికి, ఎక్కడనుండో హఠాత్తుగా తుఫాను ప్రకృతిమీద విరుచుకుపడ్డట్లుగా ఆ ప్రదేశం వింతగా ప్రతిధ్వనిస్తుంది. పచ్చికమేస్తున్న పశువులు బెదిరి దూరంగా పరిగెడుతున్నాయి.

స్టేషన్ దగ్గర కావటంతో బండి వేగం తగ్గి గట్టిగా కూతవేస్తూ మెల్లగా సాగుతూంది. బొగ్గుపొగ పెట్టెల్లో చొరబడి వాసన ఘాటుగా తగులుతూంది.

బండి ఆగగానే త్వరగా దిగేందుకు వీలుగా సునీతా, నేను గబగబా సామాను వాకిలి దగ్గరకు లాగి సిద్ధంగా నిలుచున్నాం. సీతంపేట హాల్టు స్టేషను గనుక ఒకటీ, రెండు నిమిషాలకన్నా ఎక్కువసేపు ఆగదు.

"మనం రాసిన ఉత్తరం అంది వుంటుందంటారా ? లేకుంటే సామానుతో ఇబ్బందవుతుందేమో ?" బాబును దగ్గరకు తీసుకొంటూ అంది సునీత.


"అందేవుండొచ్చు. లేకపోతే ఈ వూళ్ళో తెలిసిన వాళ్ళింట్లో సామానుంచి వూరెళ్ళి పద్దాల్ని పంపొచ్చు." అంటుండగానే బండి స్టేషన్‌లో ప్రవేశించి మెల్లగా ఆగింది.

నేను కమ్మీ పట్టుకొని ముందుకు వంగి మా వాళ్ళకోసం పరికించి చూస్తున్నాను. ఉత్తరం అందిన పక్షంలో ఎంత పనున్నా పద్దాలు రాకుండా వుండడు.

పెట్టెలకేసి చూస్తూ పరిగెత్తుకొస్తున్న అన్నయ్యకొడుకు పాండును చూడగానే 'హమ్మయ్య' అనుకొంటూ, "పాండూ ! ఇటు" గట్టిగా కేకెయ్యగానే, ప్లాట్‌ఫాం మీద బండి, మా పెట్టెముందు వాడు ఒకేసారి ఆగారు.

"ఏరా ! పద్దాలు రాలేదా ?" ఆ గోలలో నా ప్రశ్న వాడికి వినిపించలేదనుకొంటా, "అయ్యగారు ! ముందు బాబును అందించండి." ఆ పిలుస్తున్న వ్యక్తి పద్దాలు కాకపోవటంతో ఆశ్చర్యపోతూ బాబును అతనికి అందించాను.

ముందు సునీత దిగగానే, వున్న కొద్ది సామాను గబగబా అందించి నేనూ దిగి నిలబడ్డాను.




వచ్చిన ప్రతిసారి నవ్వుముఖంతో అభిమానంగాస్వాగతమిచ్చే పద్దాలుస్థానే, మరో క్రొత్త వ్యక్తి వుండటం నాకు అర్థంకాలేదు.

క్రొత్తగాపెళ్ళయిన రోజుల్లో నన్నూ, సునీతను ఇక్కడే బండెక్కిస్తూ, "చిన్నబ్బాయిగారూ ! ఈసారి వచ్చేప్పుడు పండంటి బాబు నెత్తుకు దిగాలి." అంటూ మనసారా దీవించి పంపిన పద్దాలు చేతికి బాబును అందించలేకపోయినందుకు నిరాశపడ్డాను.

పద్దాలు మా పాలేరయినా బండి దిగీ దిగక ముందే అతనికోసం ఆరాటపడ్డానంటే, నా బాల్యంనుంచి మా ఇద్దరిమధ్యా పెనవేసుకొన్న అనుబంధమే కారణం.

"పద్దాలు రాలేదెందుకని ?" అడిగాను.

"పద్దాలు మన కాడ పని మానేసి రెండేళ్ళయింది గదండీ...." ఉలిక్కిపడ్డాను. బుస్సున స్టీమ్‌ను చిమ్ముతూ ముందుకు కదులుతున్న ఇంజన్ శబ్దంలో మిగతా మాటలేం నాకు వినిపించలేదు.

బండి వెళ్ళిపోయింది.

రేకులపెట్టెలా వుండే స్టేషన్ స్థానే సిమెంటుగది వెలిసింది. మట్టిపోసి ప్లాట్‌ఫాం ఎత్తు పెంచారు. నాలుగైదు సిమెంట్ బెంచీలు, అటూ,యిటూ కొసల్లో పెద్ద రంగు బోర్డులు నిలబెట్టారు. మొత్తానికి స్టేషనులో మార్పొచ్చింది.

అక్కడికి మూడు మైళ్ళు వుంటుంది శ్రీరామవరం. అదే మా స్వగ్రామం. స్టేషనునుంచి మా వూరుకు ప్రత్యేకంగా రోడ్డు లేదు.

"బండి కట్టుకు రాలేదా ?" అడిగానతన్ని.

"లేదండి. బండి గాడి వూడిపోయింది. వ్యవసాయం రోజులు కదండీ. నడిచే వెళ్ళాల." చెప్తూ బాబును భుజంమీద కూర్చోబెట్టుకొని, రెండోచేత్తో సూట్‌కేస్ అందుకొన్నాడు. మిగతాసామాను తలో ఆ పట్టుకొన్నాం.

బాబును భుజాలమీద కూర్చోబెట్టుకొని

# మెరిసిన ముళ్ళు



వల్లూరి శివప్రసాద్

అతను ముందు నడుస్తుంటే ఒక్కసారిగా పద్దాలు గుర్తొచ్చాడు. బాబులానే ఆ వయసులో పద్దాలు భుజాలమీద ఎన్నిసార్లు కూర్చొన్నానో చెప్పలేను. పద్దాలు చెప్పే కబుర్లువింటూ కూర్చొంటే ఎంతదూరం ప్రయాణించిందీ తెలిసేదికాదు.

చెరువుగట్టు మీద మెల్లగా నడుస్తున్నాం. రైలు వెళ్ళిపోయినా తన రాకకు గుర్తుగా వెళ్తూ అది విడిచిన పొగమాత్రం ఆకాశంలో నల్లటి చారలా ఏర్పడి. క్రమంగా పలచబడి విడిపోతోంది.

చెరువుగట్టు మీద మర్రిచెట్ల ఆకులు గాలికి రెపరెపలాడుతూ చేసే సంగీతం. గుబురుల్లో పోటీలు పడ్తూ కూసే కోయిలల గానం, చెరువు నీటిలో పచ్చగా పరుచుకొన్న తామరాకుల మధ్య తెల్లగా మెరుస్తున్న కలువలు, నీటి పురుగుల కోసం మునిగితేలుతూ రెక్కలు టపటపలాడించే బాతుల గుంపులు. నీళ్ళకోసం రేవుకి జట్టులుగా వచ్చే ఆడవాళ్ళు - ఈ వూరుగుర్తొచ్చినప్పుడల్లా మనసులో మెదిలే మరపురాని దృశ్యాలు.

"పద్దాలే పని మానేశాడా ?" అడిగానతన్ని.

"నాకు తెలీదండయ్యా! పద్దాలు మానేగానే అన్నయ్యగారు నన్ను పనిలో యెట్టుకొన్నారు. నా పేరు వెంకటయ్యండి" చెప్పాడతను.

పద్దాలు గురించి వెంకటయ్య అంతకన్నా వివరాలేం చెప్పలేడనిపించి మౌనంగా నడుస్తున్నాను. పొండు పసపిట్టలా వాగుతూ సునీతకు ఏవో చెప్తున్నాడు.

కొద్దిసేపటికి చెరువు గట్టు దిగి చేల మధ్యగా సన్నని గట్లమీద జాగ్రత్తగా నడుస్తున్నాం.

పుట్టినతర్వాత కృత్రిమమైన పట్టణపు రంగుల్ని చూడడంతప్ప, సజీవమైన ప్రకృతి సౌందర్యాన్ని ఎరగని బాబు, ఆస్వాదనలో తన్మయత్వం పొందుతున్నాడు. ఆకాశంలో గుంపులుగా ఎగురుతూ గూళ్ళకు చేరుకొంటున్న పక్షుల్ని చూసి ఆనందంతో ఎగిరిపడ్తున్నాడు.

అస్తమిస్తున్న సూర్యుడు పడమటి దిక్కుకు కుంకుమ అద్దాడు. పనులు ముగించుకొని వూళ్ళోకి వెళుతున్న జనం అక్కడక్కడా పలచగా కనిపిస్తున్నారు.

నడుస్తున్నా దూరం తరగనట్లే వుంది. ఎంతోసేపట్నుంచి నడుస్తున్నట్లు విసుగనిపిస్తోంది. పరిచయమున్న దారెప్పుడూ దూరాన్ని దగ్గర చేస్తుంది. కాని ఈసారి మాత్రం అందుకు భిన్నంగా అనిపించటానికి కారణం పక్కన పద్దాలు లేకపోవటమేనని వెంటనే గ్రహించాను.

పద్దాలు చెప్పే కబుర్లు వింటూ ఎంతసేపు నడిచినా కాలం తెలిసేదికాదు. అతను చెప్పే కబుర్లు ఎలాటివయినా వాటి వెనుకనున్న ఆత్మీయతా, అభిమానం మనసును మంత్రించేవి.

పాలలా స్వచ్ఛమైన మనసు, నిజాయితీ, నిష్కపటం, పళ్ళుదాచుకోకుండా శ్రమపడ్డం అతనిలో మెచ్చదగ్గ గుణాలు. అందుకే వూరంతా పద్దాల్ని మంచివాడంటారు.

ఊరి మీదుగా నివురుగప్పిన పొగ దగ్గరకు వచ్చేశామన్న సంగతిని తెలియజేస్తుంది. గుడి గోపురం చెట్ల సందుల నుంచి అస్పష్టంగా కనిపిస్తోంది. ఊళ్ళో ప్రవేశించేసరికి వెలుతురు మసగ్గా వుంది.

పచ్చని చెట్లు, ఎర్రమట్టి రోడ్లు, ఇరుకు సందులు. పెద్ద పెద్ద పెంకుటిళ్ళు, పూరి గుడిసెలు, చెరువు గట్టుమీద గుంపులుగా కూర్చొని కబుర్లు చెప్పుకొంటున్న రైతులు, బండలమీద చతికిలబడి బాటుగా బీడీలు తాగుతూ హాస్యాలాడుకొంటున్న కుర్రకారు, వీధుల్లో చెరపట్టీలాడుతూ కేరింతలు కొడుతున్న పిల్లకాయలు,

మన్నికకు ప్రసిద్ధిచెందినవి.
అశోకా పెన్స్
& బాల్ పెన్సు
REGD. No. 143646
అశోకా పాళీలు
లాంగ్ లైఫ్ పాయింట్లతో
తయారుచేయబడుచున్నవి.
అశోకాపెన్ వర్క్సు, తెనాలి. (ఆంధ్ర)

డబ్బులేదు-ఉద్యోగంలేదు-రాబడిచాలదు
ఏంచెయ్యాలని బాధపడుతున్నారా-చదవండి
అంబడిపూడి
పుస్తకాలు
బుద్ధివికాసానికి...సమస్యాపరిష్కారానికి...
1) సినిమాలలో నటించడమెలా రూ 5/-
(సినిమాల్లో, నాటకాల్లో, టెలివిజన్‌లో, మొదలైనవి)
2) వ్యాపారాభివృద్ధికి ఏమిచేయాలి రూ 10/
3) డబ్బు సంపాదించడమెలా - రూ 5/-
4) లక్షలు సంపాదించడమెలా - రూ 5/-
5) గెలుపు నీదే — రూ 5/-
6) అరచేతిలో వైకుంఠం - రూ 5/-
(అందర్నీ నమ్మించడమెలా?)
7) శుభశకునాలు - రూ 3/-
8) ఉద్యోగాలు కావాలా - రూ 3/-
రూ 45/రూ పంపినవారికి పై
పుస్తకాలు రిజిష్టర్డు పోస్టులో
పంపుతాము. వి పి పి పద్ధతి లేదు
జలజ ప్రచురణలు
విజయవాడ - 3 VANI PUBS

డా॥ పి. వి. కె. రావ్, B. A.,
వైద్యవిద్వాన్, వైద్యాచార్య, సెక్స్ స్పెషలిస్ట్



వివాహము వాయిదా వేయవవసరంలేదు. హస్తప్రయోగం, నరముల బలహీనత, శీఘ్రస్కలనములకు ఆయుర్వేద చికిత్స పోస్టు ద్వారా చికిత్స కలదు.
రావూస్ క్లినిక్,
బి. బి. రోడ్, తెనాలి. ఫోన్ : 700. 1010

శ్రమచేసి తిరిగొస్తున్న ఆనందంలో వేగంగా నడుస్తున్న పశువుల మెడల్లో వ్రేలాడుతున్న చిరుగంటల సంగీతం ప్రశాంతంగా వున్న పల్లె వాతావరణంలో చూస్తుంటే నాలో ఉత్తేజం ప్రవేశించినట్లయింది.

పరిచయస్థుల పలకరింపులకు సమాధానాలిస్తూ నడవటంతో నేను వెనుకబడిపోయాను. నాకన్నాముందే సునీతా, బాబు వెంకటయ్యతో యింటికెళ్ళిపోయారు.

నే వెళ్ళేసరికి ఇల్లు పెళ్ళిల్లులా కళకళలాడుతూంది.

దీపావళి పండక్కి అందర్నీ గట్టిగా రావల్సిందని అమ్మ ఉత్తరాలు రాయించటంతో యిద్దరు అక్కయ్యలు, బావలు వచ్చారు. వేర్లు పడక పోవటంతో అన్నయ్యలిద్దరూ ఉమ్మడిగానే వుంటున్నారు. అందరి పిల్లలూ ఒకచోట చేరి గోలగా అరుస్తుంటే చిన్న బడిలావుంది. ఎన్నాళ్ళకో అంతా ఒకచోట కూడిన ఆనందంలో కాలాన్నే మర్చిపోతున్నారు.

"అమ్మా! పద్దాలు పనిలోకి రావటం లేదటగా?" భోజనం చేస్తూ అడిగాను.

"అవున్రా! కొత్తవాడ్ని పెట్టాంగా ఇందాక స్టేషనుకు వచ్చాడే వెంకటయ్యని, వాడే." మామూలుగా అనేసింది అమ్మ.

"పద్దాలే మానుకొన్నాడా? మీరే మానిపించారా?" నా ప్రశ్నకు అమ్మ ఆశ్చర్యంగా నా ముఖంలోకి చూసింది.

"ఆరోగ్యం బాగులేక పనిలోకి సరిగా రావటంలేదని పెద్దన్నయ్యే మానిపించాడు. పని చెయ్యలేనపుడు ఎవరు మాత్రం భరిస్తారు?" కూర వేస్తూ అంది.

నా మనసు చివుక్కుమంది.

"అదేవిటమ్మా! పద్దాలుకూ, మనకూ వున్న సంబంధం కేవలం పనివాడుగానేనా? అతను కేవలం పాలేరులానే శ్రమ చేశాడా?" బాధగా అన్నాను.

నా ప్రశ్నకు అమ్మ అవాక్కయింది. పక్కనే కూర్చొని అన్నం తింటున్న పెద్దన్నయ్య అందుకొన్నాడు.

"నువ్వనేది బాగుందిరా! మనింట్లో పనిచేసినంతకాలం పద్దాలుకు ఏం లోటు రానిచ్చాం? పనిచెయ్యలేనప్పుడు ఖాళీగా కూర్చోబెట్టి మేపటమంటే ఈ రోజుల్లో మాటలా?" అన్నయ్య మాటలకు ముద్ద మింగుడు పడలేదు.

"రెండు నెల్లనుండి రోగంతో మంచాన పడి వాడసలు లేవలేని స్థితిలో వున్నాడు. అలాంటివాడు పనేం చెయ్యగలడు?" చిన్నన్నయ్య వంతపాడాడు.

వాళ్ళ మాటలు విన్నాక నాకు అన్నం సహించలేదు. వాళ్ళ మనసులో పద్దాలికి

## త్రికోణం

**లో**పల
గుడ్డిరాత్రి తల గొట్టుకొంటూ
ఉరుములు, మెరుపులు, జడివాన
కిటికీ తలుపుల్ని తినేస్తున్న నిశ్శబ్దం
కాలశవాన్ని జూచివణుకుతున్న గోడలు
బయట
ప్రకృతి పిల్లకి మేకప్ చేస్తున్న జాబిలి
జవ్వని
జానపద గీతాలు పాడుతున్న జులాయి
గాలి
కల్పనలకు నగిషీలు చెక్కుతున్న
రజనీ గంధ
మత్తుగా కళ్లు విప్పుతున్న పుష్ప
శాబకాలు.
మధ్య
టెన్నిస్ బంతిలా నేను
బ్రతికిన హేమ్లెట్
ఈ గాలి పటానికి కట్టిన తాడు
గట్టిది .... తెగదు.

—ఎస్. మునిసుందరం

వున్న స్థానం ఎలాంటిదో బోధపడింది.

ఇరవై సంవత్సరాలు పైనే పద్దాలు మా కుటుంబానికి చేసిన సేవ, మా కోసం చేసిన త్యాగం మా వాళ్ళ దృష్టిలో కేవలం కూలిగానే గుర్తించబడటం నాకు బాధ కలిగించింది. పద్దాలు పరిస్థితి విన్న తర్వాత అన్నం తినాలనిపించక చేయి కడుక్కొని లేచాను.

ఆ రాత్రంతా పద్దాలి స్మృతులు నన్ను నిద్రకు దూరం చేశాయి.

ఆరడుగుల ఎత్తు, కండలు తిరిగిన శరీరం, ఎర్రని రంగు, బొద్దు మీసాలు, కోలముఖం, అందంగా పెద్దింటి రైతులా వుండేవాడు.

పద్దాలు మా పాలేరుగా కుదిరిననాడు మాకున్నది అయిదెకరాల భూమి మాత్రమే. నాన్న రోగిష్టి మనిషి. ఎండలో క్షణం నిలిచి పని చెయ్యలేకపోయేవాడు. నాన్నను చెట్టునీడన కూర్చోబెట్టి రెక్కలు ముక్కలయ్యేలా ఒక్కడే పని చేసేవాడు. నా చిన్నప్పుడే ఆయన చనిపోయాడు.

అప్పటికి పిల్లలందరం తెలిసీ తెలియని వయసువాళ్ళం. అందర్నీ చుట్టూ కూర్చోబెట్టుకొని, "పద్దాలు! వీళ్ళ బ్రతుకులేంగాను?" అంటూ గుండె పగిలేలా

అమ్మ ఏడ్వటం నాకు బాగా గుర్తు.

"అమ్మగారూ! ఏడిస్తే మాత్రం పోయిన అయ్యగారు తిరిగొస్తారా? పిల్లల గురించి మీరేం బెంగ పెట్టుకోకండి. అయ్యగారు నన్ను తమ్ముడిలా చూసుకున్నారు. ఈళ్లంతా నా అన్నబిడ్డలనుకుంటాను. నే బతికినంతకాలం మీకు అండగా వుంటానమ్మా" ధైర్యం చెప్పాడు పద్దాలు.

చివరకు అన్న మాటను నిలబెట్టుకున్నాడు. లేకుంటే నాన్న పోయేనాటికి వున్న అయిదెకరాల భూమి నేటికి ముప్ఫయి ఎకరాలు అయ్యేది కాదు. అందుకోసం రేయింబవళ్ళు ఎండనకా, వాననకా తన కండల్ని ఎంతగా కరిగించి మా భవిష్యత్తును తీర్చిదిద్దాడో నేనర్థం చేసుకోగలను.

తనను మా కుటుంబంతో పాలేరుగానే ఏనాడూ ముడిపెట్టుకోలేదు. ఎన్నడూ ఒక్క క్షణం తీరిగ్గా కూర్చోవటం నేను చూసెరగను. తన చెమటతో మా భూమిని తడిపాడు. ఫలాన్ని మాకు అందించాడు.

చదువంటే ఆసక్తి చూపని అన్నయ్యలిద్దర్నీ తనతోపాటే పొలం తీసుకెళ్ళేవాడు.

"చిన్నబ్బాయిగారో! అన్నలిద్దరూ ఎగసాయం చేస్తున్నారు. నువ్వు మాత్రం పెద్దచదువులు చదివి గొప్ప ఉద్యోగం చెయ్యాల." అంటూ. రోజూ పొలం వెళ్ళే దారిలోనే బడిలో దిగవిడిచి వెళ్ళేవాడు.

పద్దాలు ప్రోత్సాహం, అండ లేకుంటే నేను ఈనాడు ఒక ఉన్నత హోదాలో వుండకపోయేవాడ్ని.


బడికి సెలవులొస్తే అన్నయ్యలతో పాటు నేనూ పొలం వెళ్ళేవాడ్ని. వాళ్ళంతా పోటీలు పడ్డట్టుగా కష్టపడుతుంటే వేడుకగా చూసేవాడ్ని. నాకూ వాళ్ళతో పోటీపడాలనిపించేది.

"రా చినబాబు! నువ్వు చదువుకొని గొప్పోడివయినా రైతు బిడ్డవే. మేం మట్టి పూసుకొంటున్నా, నువ్వు చదువుకొంటున్నా మనందరి తల్లి ఈ భూదేవే. చదువుకొన్నా నీకు నాగలి పట్టడం తెలియాలి. అప్పుడే భూదేవి నిన్ను దీవిస్తది" కాలేజి సెలవల కొచ్చినపుడు నాగలి నా చేతికిచ్చి ప్రక్కనుండి సాలు దున్నించేవాడు.

బురదనీటిలోదింపి నాటువేయించేవాడు. లొల్లాయి పాటలుపాడుతూ ఉత్సాహపరిచేవాడు. ఆ కంఠంలో శ్రమను మైమరపించే మాధుర్యం ధ్వనించేది. కట్టలు కట్టి చేతికిచ్చి ధాన్యం నూర్పించేవాడు.







"చినబాబూ! ఏదో ఒక విద్య తెలిసినోడు తాలుగింజ లాటోడు. మడిసన్నాక అన్నీ తెలియాలి. అప్పుడే నిన్ను మెచ్చుతారు" బండెక్కించి తూర్పార బట్టించేవాడు.

నేను కాలేజి చదివే రోజుల్లోగాని పద్దాలుకు భార్య, పిల్లలూ వున్నారని గ్రహించలేకపోయానంటే అతను ఎంతగా మా కుటుంబానికి అంకితమయ్యాడో అర్థం చేసుకోవచ్చు. నా పెళ్ళికి ముందటేడే పద్దాలు భార్య జబ్బుతో చనిపోయింది.

కాలేజిచదువు పూర్తయినపుడు, ఫస్టున పాసయినపుడు, మంచి ఉద్యోగం వచ్చినపుడు, ఆ విజయం తనదిగా పద్దాలు పొందిన ఆనందం నేను మరువలేను.

పంటలు కలిసొస్తుంటే తన చేతుల మీదుగానే మాకు పొలం కొనిపెట్టాడు. తన చేతులతోనే పాతయిల్లు పడగొట్టించి కొత్తగా పెంకుటిల్లు కట్టించాడు. మా తరపున పెళ్ళిపెద్దలా అందరి పెళ్ళిళ్ళు జరిపించి తన చేతులతో అక్షింతలు చల్లాడు.

"అమ్మగారూ! చిన్నబ్బాయికూడా ఒక ఇంటివాడయ్యాడు. ఇంక మీకేం దిగుల్లేదు. దేవుళ్ళాంటి అల్లుళ్ళు, పండంటి కోడళ్ళు వచ్చారు. మీరు మనవళ్ళ నాడిత్తూ ఆనందంగా కాలం గడిపెయ్యండి." అంటూ ఎంతో సంబరపడిన పద్దాలు లేవలేని స్థితిలో దిక్కులేని వాడయ్యాడు.

"పద్దాలు! ఆయన పోయినప్పట్నుండి మాకు అండగావుండి బిడ్డల్నొక దారికి తెచ్చి, మా కుటుంబాన్ని నిలబెట్టావు. ఇదంతా నీ చలవే. నీ ఋణం మాకు తీరదయ్యా." కృతజ్ఞతతో కన్నీళ్ళు పెట్టుకొన్న అమ్మ పద్దాల్ని మరిచిపోయింది.

పద్దాలు ఆలోచనలతో రాత్రి కరిగిపోతుండగానే ఎప్పటికో నిద్రలోకి జారిపోయాను.

* * *

ఉదయం పద్దాల్ని చూసి వద్దామని బయలేరాను. ఊరికి దక్షిణంగా దాదాపు పొలాల్లో ఒక మట్టి దిబ్బమీద వుంది పద్దాలు గుడిసె. తుఫానుగాలికి చెదిరిపోగు పడ్డట్లుగా వున్న ఆ గుడిసె పద్దాలు అనుభవిస్తున్న దరిద్రానికి సూచనగా కనిపించింది.

గుడిసె ముందున్న రేగిచెట్టు కాయలు రాలుస్తున్న పద్దాలి పిల్లలిద్దరూ నన్ను చూసి లోపలికి పరిగెత్తారు. దరిద్రానికి నిర్వచనాల్లా కనిపిస్తున్న వాళ్ళిద్దర్నీ చూస్తుంటే నా కడుపుతరుక్కుపోయింది.

నన్ను చూడగానే పద్దాలుకళ్లజ్యోతుల్లా వెలిగాయి. చూపులతో నన్ను తడుముతూ వెంటనే మాట్లాడలేకపోయాడు.

"మీరొచ్చారేం చినబాబు!" అంటూ లేవబోయి నిస్సత్తువతో వెనక్కువాలి, "లచ్చీ! పట్టాయెయ్యి, బాబుగారు, కూకుంటారు." హడావుడి పడ్తూ కేకేశాడు.

"నిన్ను చూసి పోదామనే పద్దాలూ! నీ ఆరోగ్యం బాగులేదని తెలిసింది" లక్ష్మి వేసిన పాత పట్టా మీద కూర్చొంటూ అన్నాను.

"నిన్న వచ్చారని వెంకటయ్య చెప్పాడు. అప్పట్నుంచి మిమ్మల్ని చూడాలని ఆరాటపడుతున్నాను. నేనుగా రావటానికి ఓపికలేకపోయింది." ఆ కళ్ళు వాత్సల్యాన్ని వర్షిస్తున్నాయి.

పద్దాల్ని ఓసారి పరీక్షగా చూశాను. ఎప్పుడూ చెరగని చిరునవ్వుతో వెన్నెల తొడుగులా కనిపించే పద్దాలు ముఖం నల్లగా పొగచూరినట్లు వికృతంగా వుంది. కుడిచేయి, కాలు పక్షవాతంతో పడిపోయాయి. వెనుకటి పద్దాలంటే నమ్మ శక్యం కావటం లేదు.

"మీకు బాబు పుట్టాడటగా! ఒకసారి బాబును తీసుకొచ్చి చూపెట్టమని ఇంతకు ముందే మంగకు చెప్పాను. మీ అన్నయ్యల బిడ్డలందర్నీ ఈ గుండెల మీదెట్టుకొని ఆడించాను. మీ బాబు నాడించాలన్న సరదానే తీరలేదయ్యా." ఇంకా పద్దా మాపై చూపిస్తున్న ఆత్మీయత నా హృ యాన్ని పిండసాగింది.


SAMARIAS

# సమరియాస్ ఫైనాన్స్

## పెట్టుబడి గురించిన సువర్ణావకాశ యోజనము

జులై 15 వరకు

| | మూడు నెలలకు ఇవ్వబడిన వడ్డీ | ఒక సంవత్సరమునకు ఇవ్వబడే వడ్డీ | డిపాజిట్ కాలావధిలో ఇవ్వబడే వడ్డీ |
|---|---|---|---|
| వడ్డీదరము | 18% | 20% | 22% |

విశేషమయిన అంశములు:

1. డిపాజిట్ కాలము: 60 నెలలు
2. స్వీకరించే మొత్తము: రూ. 1000/- లేక రూ. 500/- విశేష మొత్తము

డిపాజిట్టులను స్వీకరించే మా కార్యాలయాలు:
మదరాసు-5, తిరువేంద్రం-4, తిరువళ్ళా-1, కొట్టాయం-1, కొచ్చి-11, రాన్ని, ఆలెప్పి-1, బెంగళూరు-42.

ప్రధాన కార్యాలయము: 29, లస్ అవెన్యూ, మదరాసు-600 004
ఫోన్: 75523, 75524

"మంగ ఇక్కడేవుందా? పెళ్ళిచేశావుగా?" తేరుకొంటూ అడిగాను.

ఓ నిమిషం పద్దాలు మాట్లాడలేకపోయాడు. నిర్వికారంగా కప్పుకేసిచూస్తూ నిట్టూర్పు విడిచాడు. జీవిత సత్యాన్నంతా అనుభవాలలో జీర్ణించుకొని తేలిగ్గా నిశ్వసించినట్లుగా ఆ నిట్టూర్పు భారంగా ధ్వనించింది.

"బాబూ! వాన యెక్కువయితే వరదవుతుంది. తక్కువయితే కరువవుతుంది. దేవుడూ అంతే. ఎటోకటు మొగ్గుతాడే కాని చాలినంత యివ్వడు. మోటారు ఇప్పదీయించి పైకి లాగిత్తుంటే తాడు తెగి తలమీద పడి బావిలోనే కప్పడిపోయాడు. దాని బతుకు అప్పుడే బండలయిపోయింది" బాధనంతా ఒక్కసారిగా గుటకమింగి అదోలా నవ్వేడు.

పద్దాల్ని చూస్తుంటే బడబాగ్నిని తనలో ఇముడ్చుకొని పైకి మామూలుగా కనిపించే సముద్రం గుర్తొచ్చింది.

"ఇప్పుడెలా గడుస్తూంది?" సూటిగా చూస్తూ అడగలేకపోయాను.

"ఇంట్లో ఆడే రెక్కలు నాలుగుంటే తిండికేం లోటుంటుందయ్యా! మంగ, పెద్దోడే కూలికెళ్ళి నెట్టుకొత్తన్నారు." శుష్కంగా నవ్వేడు.

ఆ నవ్వు నా గుండెలో దూసుకెళ్ళింది.

మా శ్రేయస్సుకోసం, భవిష్యత్తుకోసం ఆ రెక్కల్నే రేయింబవళ్ళు ముక్కలు చేసుకొన్న పద్దాలు తనకంటూ చివరకు ఏం మిగుల్చుకోగలిగాడు? మా జీవితాలకు పునాదులు వేసిన ఆ రెక్కలే తన వాళ్ళకు గోతులు తవ్వకొన్నాయి.

"వైద్యం చేయించుకొంటున్నావా, పద్దాలు?"

"గెల బరువైన చెట్టుకు గడవేసి ఆపితే గాలికి ఎంతకాలం ఆగుద్దయ్యా? వయసొచ్చింది. రాలబోతున్నాను. ఎంతోకాలం చెమటతో తడిపిన భూమిలోనే రెక్కలాడిస్తూ కడ ఊపిరి తీసుకొందామనుకొన్నాను. కాని భూదేవికి నామీద దయ లేకపోయింది. చివరకు రెక్కలు విరిగి ఆ తల్లి నన్ను ఎప్పుడు పిలిచి గుండెలో చోటిత్తుందాని........" ఆపై మాట్లాడలేక గట్టిగా శ్వాస తీసుకొంటూ ఎవరో్ని చూస్తున్నట్లుగా చూపు నిలిపాడు.

ఉద్వేగంతో నా శరీరం వణికింది. అమాంతం పద్దాల్ని కౌగలించుకొని "పద్దాలు! మేం పాపులం! క్షమించు" అంటూ బావురుమని ఏడ్వాలనిపించింది. అతన్ని చూసేకొలది అంతరాత్మజ్వాలలా నన్ను దహించివేస్తూంది.

జేబులోనుంచి రెండొందలు తీసి పద్దాలు గుప్పిట్లోపెట్టి నా చేతులు బిగించాను.

"పద్దాలు! ఇవి వుంచుకొని వైద్యం చేయించుకో." దీనంగా అన్నాను.

"ఈ కాగితాలు నాకెందుకు బాబూ! వెనుకటి మీ పద్దాల్ని గుర్తుంచుకొని తవరు అభిమానంతో చూడటానికి వచ్చారు. నేను మీ గుండెలో ఎప్పటికీ బతికుంటానన్న సంతోషం చాలయ్యా. వద్దు." చేయి గింజుకొన్నాడు.

"పద్దాలూ!" దుఃఖంతో నా పెదాలు వణికాయి.

"లోకంలో నీలాంటి వాళ్ళంతా ఏం కోల్పోతున్నారో నాకు తెలుసు. నీ త్యాగా




వీనస్ వాటర్ హీటర్లు

IS : 2082

మొదటగా I.S.I. సర్టిఫికెట్ పొందినది.

వెంట్ పైప్ అక్కరలేనిది: దృఢమైన నిర్మాణము !!

మెయిన్ డీలర్లు :

సోనో విజన్,

ఏలూరు రోడ్డు, విజయవాడ–2.

Suvarna



**Sri Rama B.Ed / M.Ed Coaching Institute**

NELLORE

(Branch : KURNOOL)

Principal : B. Ramasubbaiah
(Retired Lecturer, Govt. College of Education)

1. 3rd Batch of B.Ed from this institute and 2nd batch for M.Ed.
2. All graduates are eligible as in last year for B.Ed All B Eds are eligible for M. Ed.
3. Contact programmes and Exams at Nellore.
4. Personal and postal coaching.

Contact V. V. Sarma M. A., M.Ed.
B/B 353 B. Camp, Kurnool

if You wish to join at Kurnool. Apply for prospectus paying Rs. 2/-



ఋణం

వ్యాపారాభివృద్ధి కోసం ఆకర్షణీయమైన షరతులమీద భవనం, వ్యాపారం, షాపులు, భూములు, థియేటర్లు, లిమిటెడ్ కంపెనీలు, పరిశ్రమలు వగైరాలపై రు. 20,000 లేక ఆపైన ఋణం లభించును.

వ్రాయండి లేదా సంప్రదించండి. ఫోన్ : 395126

**SUPREME CORPORATION (BANKERS)**

F-15, "EVEREST" 7th Floor, Near Famous cine laboratory, Tardeo Road, BOMBAY-400 034.

ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో.

వికి మేం వెల చెల్లించలేం. తీసుకో." అస్పష్టంగా గొణిగాను.

"బాబూ! మీ ఇంట్లో వున్నంతకాలం నన్ను అభిమానంగా చూశారు. మావాళ్ళకు ఏ లోటు లేకుండా జరిగింది. అంతకన్నా మీరేమియ్యాలి? నావనుకొని నే పెంచిన మొక్కలు చెట్లయ్యాయి. కాయలు కాశాయి. నా శ్రమకు ఫలితం దక్కిందయ్యా. అంతకన్నా ఇంకేంటి కావాలి?" పద్దాలు కంఠంలో ఎంతో తృప్తి.

నాకళ్ళనుంచి నీళ్ళు రాలిపడ్డాయి. అక్కడ ఒక్క క్షణం కూడా కూర్చునే శక్తి లేకపోయింది. వస్తున్న దుఃఖాన్ని దిగమింగుతూ, "పద్దాలూ! నా తృప్తి కోసం కాదనకు. వస్తాను" అంటూనే గభాల్న లేచి, వెనకనుంచి పద్దాలు కేకేస్తున్నా వినిపించుకోకుండా బయటకు నడిచాను.

దీపావళి రోజు ఊరంతా వెలుగుతో నిండిపోయింది. ఇంట్లో పండుగ సంబరం ఆనందంగా జరుపుకొన్నారు. మాయింటికి వెలుగిచ్చిన పద్దాలింట్లో ఏ దీపమూ వెలగకుండా చీకటి మిగిలిందని నా ఒక్కడికే తెలుసు.

"అన్నయ్యా! పద్దాలు మనకు చేసిన సహాయాన్ని యింత త్వరగా మర్చిపోతే ఆ భగవంతుడు క్షమిస్తాడనుకోను. మండే సూర్యుడి వెలుగే ఈనాడు మనం అనుభవిస్తూ, ఆనందిస్తున్న చంద్రుడి వెన్నెల! అది తెలీకనే ఇదిమన అదృష్టమని ఎగిరి పడ్తున్నాం." వెళ్తూ చివరిగా అన్నయ్యతో అన్న మాటలివి.

* * *

వెళ్ళిన తర్వాత రెండుసార్లు ఇంటికి ఉత్తరాలు రాస్తూ పద్దాలు గురించి అడిగిన ప్రశ్నకు ఇంటి దగ్గరనుంచి ఏ సమాధానం రాలేదు. అన్నయ్యలు మర్చిపోయినా, పద్దాల్ని అమ్మ ఎలా మర్చిపోగలిగిందో నాకు అర్థంకాలేదు.

కొద్ది నెలల్లోనే నేను అనుకోకుండా ఊరు వెళ్ళాల్సి వచ్చింది.

సేషన్‌లో బండి ఆగగానే, "అయ్యగారు! ముందు బాబునిలా ఇచ్చి సామానందించండి" ఆ కంఠం వెంకటయ్యది కాదు.

సన్నగా, పొడుగ్గా వున్న అతన్ని చూడగానే ఉలిక్కిపడ్డాను. అతను పద్దాలు పెద్ద కొడుకు.

బండి గట్టిగా కూత వేయగానే ఆ ప్రతిధ్వని నా గుండెనుంచి దూసుకుపోయింది.

## ఊహల మంజిలీ

నిన్ను అనుకున్నపుడు
ఉరికిన
నిటూర్పుల జలపాతం
జల్లే నిప్పు రవ్వలు
మనమధ్య దారిపైన
గడిపరకల్ని కాల్చేస్తూ
'ఊహల మజిలీ'లో
కేంప్ ఫైర్
రా జేస్తాయి!
మలుపు తిరిగిన జీవితం అంచు
కోరగవున్న కొడవలై
ఎన్నాళ్ళనుంచో అల్లుకుంటున్న
రాగలతా మండపాన్ని
కోసేస్తుంది!!
తెగిన లతల నాళాల్లోంచి
కారే రసబిందువులు
ఏ జీవన క్షేత్రాన్ని
సస్య శ్యామలం చేస్తాయి?

—వి. సత్యసావిత్రి

---

ముందు సునీతను దిగమని, సామాను అందించి దిగి నిలబడ్డాను.

"పదండెళ్దాం. గూడు బండి కట్టుకొచ్చాను. బండిదారి సరిగానే వుంది." అన్నాడు తలకు గుడ్డచుట్టుకొంటూ. ఆ కట్టుకొనే విధానంలో పద్దాలే కనిపించాడు.

"సత్తిరాజూ! మీ నాన్న కెలావుంది?" ఆత్రంగా అడిగాను.

కొద్దిక్షణాలు వాడేం మాట్లాడలేదు. "మీకు తెలీదా! అయ్యపోయి రెణ్నెల్లయింది. ఆ తర్వాతనే అన్నయ్యగారు నన్ను పనిలోకి తీసుకొన్నారు." వాడి కళ్ళల్లో నీళ్ళు సుడులు తిరిగాయి.

చివరిసారిగా నేను పద్దాల్ని కలుసుకొన్న సంఘటన గుర్తొచ్చి స్థాణువులా నిలబడిపోయాను. నా మెదడు మొద్దుబారినట్లయింది. కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి.

సత్తిరాజు బండికట్టి సామానంతా యెప్పుడు చేరవేశాడో కూడాగమనించలేదు.

"రండయ్యగారూ! బండి కట్టాను." అన్నాడు వినయంగా.

నేను తేరుకొని యాంత్రికంగా వెళ్ళి బండిలో కూర్చొన్నాను. సత్తిరాజు వుత్సాహంగా బండి తోలుతున్నాడు. కోడెగిత్తలు దూకుడుగా గెంతుతున్నాయి. కుదుపులతో యెగిరిపడ్తోంది బండి.

ఇదే పద్దాలయితే "చినబాబూ! సరదాగా బండి తోలండి. మీ చెయ్యడితే చాలు మన గిత్తలు ఎగడతాయి" అంటూ పగ్గం నా చేతికిచ్చేవాడు. అలా ఎన్నోసార్లు బండి నాచేత తోలించాడు.

ఎంతోకాలం బండితోలిన అప్పటి పద్దాలు, లాగిన గిత్తలూ లేవు. పద్దాలు, గిత్తలు కాలగర్భంలో కలిశాయి. ఇప్పుడు గిత్తలు మారాయి. కాని బండి అదే. ముందుకు పరిగెడుతోంది.

ఊరెళ్ళిన మర్నాడు సాయంత్రం మల్లె పందిరి కింద ఒంటరిగా కూర్చొన్నాను. ఉన్నట్లుండి ఆకాశంలో మేఘాలు కమ్ముకురాసాగాయి. గాలి చల్లగా వీస్తోంది.

"అయ్యగారూ! మా అయ్య మీ కిమ్మన్నాడు." అంటూ సత్తిరాజు నా చేతిలో ఏదో పొట్లం వుంచాడు. విప్పిచూశాను. చిన్న బంగారు ఉంగరం.

"కంసాలయ్యచేత అయ్యేచేయించాడు. బుజ్జిబాబుగారికి తొడగమని చెప్పమన్నాడయ్యా" అనేసి వెళ్ళిపోయాడు.

కన్నీళ్ళు రాలి నా చేతిలోవున్న ఉంగరాన్ని తడిపేశాయి. అలా చూస్తూ పిచ్చివాడిలా ఎంతసేపున్నానో తెలీదు.

"నాన్నా వానొత్తోంది" అంటూ బాబు పరిగెత్తుకొచ్చాడు. అప్పుడు గమనించాను చినుకులురాలటం. గభాల్నవాడ్ని దగ్గరకు తీసుకొని ఉంగరం వేలికి తొడిగి, వాడ్ని హృదయానికి హత్తుకొని మూగగా ఓ నిమిషం ఏడ్చాను.

వర్షం హఠాత్తుగా ఎక్కువయింది. పైకి చూశాను. మబ్బులతో ఆకాశం నల్లగావుంది.

ఆ మబ్బుల్లో పద్దాలు కనిపించాడు. చూస్తూ అలానే వర్షంలో తడిసిపోవాలనిపించింది. బాబు గోలగా అరుస్తుంటే లోపలకు తీసుకెళ్ళాను.

కాసేపు వర్షం బాగా కురిసి వెలిసింది. ఇంటిచుట్టూ నీళ్ళు పారుతున్నాయి. మొక్కలన్నీ తేజంతో మెరుస్తూ, చల్లగాలికి ఆనందంగా కదులుతునట్లున్నాయి.

బయటికి వచ్చి ఆకాశంలోకి చూశాను. ఎంతో దూరాన్నుంచి జీవాన్ని తనలో దాచి తెచ్చి ఇంతదాకా వర్షించిన మబ్బు తునకలేవి? ఒక్కటికూడా నా కంటికి కనిపించలేదు.

"పద్దాలూ! పద్దాలూ!" శూన్యంగా వున్న ఆకాశంలో వెదుక్కొంటూ నాలో నేనే గొణుక్కొన్నాను.